# Official Spokesperson's response to media queries on comments by UN High Commissioner for Human Rights

October 20, 2020

# ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హై కమిషనర్ వ్యాఖ్యలపై మీడియా సందేహాలకు అధికార ప్రతినిధి స్పందన

అక్టోబర్ 20, 2020

ఐక్యరాజ్యసమితి(యూఎన్) మానవ హక్కుల హై కమిషనర్ వ్యాఖ్యలపై మీడియా సందేహాలకు స్పందనగా అధికార ప్రతినిధి శ్రీ అనురాగ్ శ్రీవాస్తవ ఈవిధంగా తెలిపారు,

“ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్‌ఏ)కు సంబంధించిన అంశంపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హై కమిషనర్ కొన్ని వ్యాఖ్యలు చేసిన విషయాన్ని మనం చూశాం. భారత దేశం చట్ట ప్రకారం అలాగే స్వతంత్ర న్యాయ వ్యవస్థ ఆధారంగా ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థను కలిగి ఉంది. చట్టాల రూపకల్పనలో కచ్చితంగా సార్వభౌమాధికారమే ప్రధానం. మానవ హక్కుల కారణంతో చట్ట ఉల్లంఘనకు పాల్పడటాన్ని అంగీకరించే ప్రసక్తే లేదు. యూఎన్ విభాగం ఈ అంశంపై మరింత అవగాహనతో స్పందించి ఉండాల్సింది.”

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 20, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.